# చెత్త కనిపిస్తే తప్పుకెళ్లొద్దు..కాల్ చెయ్యండి

### నగర పౌరుల కోసం వాట్సాప్ నంబరు నప్రకటించిన జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** నగర ప్రజలకు మరింత సౌకర్యం కల్పించేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్త తొలగింపు వంటి సమస్యలపై పౌరులు తక్షణమే ఫిర్యాదు చేయగలగే విధంగా ప్రత్యేక వాట్సాప్ నంబర్‌ను ఏర్పాటు చేసినట్టు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ వెల్లడించారు. ఇంతకు ముందు మై జీహెచ్ఎంసీ యాప్ ద్వారా మాత్రమే ఫిర్యాదు చేసే అవకాశం ఉండేది. చెత్త కనిపిస్తే తప్పుకెళ్లొద్దని.. అక్కడికక్కడే ఫిర్యాదు చేయాలని కోరారు. సమస్యలపై వేగంగా స్పందించేందుకు వాట్సాప్ నంబర్ **81259 66586** ను ప్రారంభించామని ఆయన తెలిపారు. పౌరులు తమ ప్రాంతంలో ఎదురవుతున్న భవన నిర్మాణ వ్యర్థాలు, గార్బేజ్ బిన్ ఓవర్‌ఫ్లో జివిపి పాయింట్‌ల వద్ద పేరుకొని పోయిన చెత్త, తొలగింపు వంటి సమస్యల ఫోటోలు, లోకేషన్ వివరాలు ఈ నంబర్‌కు పంపించవచ్చు. ఇలా వచ్చిన ఫిర్యాదులను అధికారులు తక్షణమే పరిష్కారంచూపుతారని తెలిపారు. జీహెచ్ఎంసీ ప్రజల సహకారంతో పరిశుభ్ర నగర లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ ఈ సేవను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు.

హైదరాబాద్ వార్త



# ఫీవర్ ఫియర్



**వర్షాకాలం వచ్చిందంటే గ్రేటర్‌ను సీజనల్ వ్యాధులు చుట్టుముడుతున్నాయి. వాతావరణంలో వచ్చిన మార్పులు, అపరిశుభ్ర పరిస్థితులు వెరసి వైరల్ ఫీవర్ల విజృంభణకు దారితీస్తున్నాయి. మలేరియా, డెంగీల లక్షణాలను తలపించేలా జ్వరాలు పీడిస్తున్నాయి. ముఖ్యంగా ఈ ఫీవర్ బారిన పడుతున్న వారిలో ఎక్కువ మంది చిన్నారులు ఉంటున్నారు.**

- గ్రేటర్‌లో ముసురుకుంటున్న సీజనల్ వ్యాధులు
- ఇంట్లో ఒక్కరికి వస్తే ..అందిరినీ చుట్టేస్తున్న ఫీవర్
- డెంగీ, మలేరియా లక్షణాలతో బెంబేలు
- గాంధీ, ఫీవర్ ఆస్పత్రులతో పాటు నీలోఫర్‌కీ క్యూ
- ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో బెడ్ కోసం రెండు రోజులు నిరీక్షణ
- వాతావరణంలో మార్పులే కారణమంటున్న వైద్యులు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** కొద్దిరోజులుగా వాతావరణం మారిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. ఇలా సీజన్ మారినప్పుడల్లా సాధారణంగా రకరకాల ఇన్‌ఫెక్షన్లు దాడిచేస్తున్నాయి. ఇటీవల వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల కారణంగా పెద్దలతోపాటు చిన్నారులను వైరల్ ఫీవర్స్ వెంటాడుతున్నాయి. అడపా దడపా వర్షాలు కురవడం వాతావరణంలో మార్పుల వల్ల జలుబు, దగ్గు, జర్వంతోపాటు తలనొప్పి, వంటి లక్షణాలతో బాదపడుతున్నారు. దీంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుత్రుల్లో బాధితుల సంఖ్య పెరిగిపోతుంది. నగరంలోని ప్రధాన ఆసుపత్రులైన గాంధీ, ఉస్మానియా, ఫీవర్ ఆసుపత్రితోపాటు చిన్నపిల్లల ఆసుపత్రిగా పేరుగాంచిన నీలోఫర్‌లోనూ కేసుల సంఖ్య పెరిగిపోతోంది. పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో రెండు మూడు రోజులైనా బెడ్ దొరకడం లేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇంట్లోని కుటుంబ సభ్యుల్లో ఒక్కరికి ఫీవర్ వస్తే ఇంటిల్లిపాది జ్వరం బారిన పడుతున్నారు. అయితే ఆస్పత్రులకు వస్తున్న బాధితుల్లో జలుబు, తలనొప్పి, జర్వంతోపాటు ఒళ్లు నొప్పులు కూడా ఉంటున్నాయి. దీంతో ఈ లక్షలణాలు చూసి డెంగీ, చికెన్‌గున్యా, మలేరియాగా అనుమానించి వ్యాధి

**డెంగీ లక్షణాలివీ..**

హఠాత్తుగా తీవ్రజ్వరం, కాళ్లు కదలించలేని పరిస్థితి ఉంటుంది. ఎముకలు, కండరాల్లో భరించలేని నొప్పి. శరీరంపై దద్దుర్లు వస్తాయి. వాంతులు, వికారం, కొన్నిసార్లు రక్తంతో కూడిన మలవిసర్జన, రక్తంలో ప్లేట్‌లేట్స్ తగ్గుదల ఉంటుంది.

**మలేరియా లక్షణాలు ..**

మలేరియా రెండు రకాలు ఉంటుంది. 1) మలేరియా ప్లాస్మోడియం వైవాక్స్ (పీవీ), 2) ప్లాస్మోడియం పాల్సీ ఫారమ్(పీఎఫ్). వీటిలో ప్రమాదకరమైనది ప్లాస్మోడియం పాల్సీ ఫారమ్(పిఎఫ్). గతంలో ఇది ఎక్కడో ఆటవి ప్రాంతాల్లో కనిపించేది. కానీ ప్రస్తుతం నగరంలోనూ వ్యాపిస్తుడటంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా వాటి లక్షణాలు ఎలా ఉంటాయంటే...దోమ కుట్టిన 10-14 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. రోజు విడిచి రోజు జ్వరం వస్తుంది.

మిగతా 3లో

**డెంగీ జ్వరాలపై అప్రమత్తం -జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశం** 3

## ఐదువేలు ఇచ్చుకో.. కార్డు పుచ్చుకో!



- దరఖాస్తుల పరిశీలనలో తీవ్ర జాప్యం
- ఎలాగైనా కార్డు దక్కించుకోవటానికి లబ్ధిదారుల ఆరాటం
- పేదల బలహీనతను క్యాష్ చేసుకుంటున్న చోటామోటా నేతలు
- ఏఎస్ఓ సర్కిల్ పరిధిలో కాంట్రాక్టు ఉద్యోగుల ద్వారా వసూళ్లు

**హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మీకు కొత్త రేషన్ కార్డు కావాలా... అయితే రూ.5వేలు సమర్పించుకోండి అంటూ వసూళ్లకు తెరతీశారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుని ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నవారు చివరకు డబ్బు వెచ్చించి కార్డును తీసుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొత్త రేషన్‌కార్డుల జారీకి గ్రేటర్ పరిధిలో క్షేత్రస్థాయిలో సర్వేలు పూర్తి స్థాయిలో జరగకపోవడంతో దరఖాస్తులు చాలా వరకు పెండింగ్‌లో ఉంటున్నాయి. పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం సిబ్బంది తక్కువగా ఉన్నారని, ఎక్కువ సంఖ్యలో ఉన్న దరఖాస్తులను పరిశీలించాలంటే సమయం పడుతుందని చెబుతున్నారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 50శాతం కూడా పరిశీలించలేదని సమాచారం. ప్రస్తుతం రేషన్ షాపుల్లో సన్నబియ్యం ఇస్తుండడంతో పాటు ఆరోగ్యశ్రీ పథకంతో ఉచిత కార్పొరేట్ వైద్య సదుపాయం కోసం రేషన్‌కార్డు అవసరం కావడంతో చాలామంది కొత్త రేషన్‌కార్డును ఎలాగైనా పొందాలనే పట్టుదలతో సివిల్ సప్లయ్ అధికారులను ఆశ్రయిస్తున్నారు. ఈ పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకున్న పౌరసరఫరాల శాఖలోని కొందరు కాంట్రాక్టు ఉద్యోగులు, వివిధ పార్టీలకు చెందిన చోటా బడా నేతలు రేషన్‌కార్డు జారీ కోసం అక్రమ వసూళ్లకు తెరలేపినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈ క్రమంలోనే కొన్ని ఏఎస్ఓ సర్కిల్ కార్యాలయాల పరిధిలో కొత్త రేషన్‌కార్డు దరఖాస్తులను పరిశీలించి మిగతా 3లో

## కార్డులు రాని వారు నేరుగా కార్యాలయానికి వెళ్లండి

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 1, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజా పాలనలో ప్రజలకు అన్ని విధాల సుపరిపాలన అందివ్వడం జరుగుతుందని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని రహమత్‌నగర్ డివిజన్ హబీబ్ ఫాతిమానగర్ కమ్యూనిటీ హాల్‌లో కొత్తగా మంజూరైన డిజిటల్ రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ హరిచందన, స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డితో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని యూసుఫ్‌గూడ, రహమత్‌నగర్, బోరబండ, ఎర్రగడ్డ, వెంగళ్‌రావునగర్ డివిజన్లకు చెందిన లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలనలో ప్రజలకు అన్ని విధాల ఆదుకునేందుకు పేదరికాన్ని నిర్మూలించేందుకు తెల్లరేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్నబియ్యం పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ప్రజలకిచ్చిన వాగ్దానాల ప్రకారం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 60 వేల ఉద్యోగాలు సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత ఉద్యుత్, ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వటం జరిగిందన్నారు. నగరంలోని ప్రతి నియోజకవర్గంలో తెల్ల రేషన్ కార్డులు అందివ్వడం జరుగుతుందని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 5,500 తెల్ల రేషన్ కార్డులను అందిస్తున్నామన్నారు. కార్డులు రాని వారు నేరుగా సివిల్ సప్లై కార్యాలయంలో సంప్రదించి కార్డులు పొందాలని సూచించారు. తెలంగాణలో మొన్నటి వరకు ఆషాడ బోనాల ఉత్సవాలు జరుపుకున్నారని నేటి నుంచి తెల్ల రేషన్ కార్డు ఉత్సవాలు జరుపుకుంటున్నారని తెలిపారు. నగరంలోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కంటోన్‌మెంట్ మిగతా 3లో



రహమత్‌నగర్‌లో రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేస్తున్న మంత్రి

# పట్టభద్రుల వేదిక..55 ఏళ్ల జ్ఞాపిక

- నేడు వ్యవసాయ విశ్వవిద్యాలయ స్నాత కోత్సవం
- హాజరకానున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- వర్సిటి ఉపకులపతి అల్దాస్ జానయ్య వెల్లడి



**అత్తాపూర్ ఆగస్టు 1, ప్రభాతవార్త :** విద్యార్థులకు స్నాత కోత్సవం ఒక మెమొరబుల్ డేగా మారనుందని ఉపకులపతి అల్టాస్ జానయ్య పేర్కొన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ వర్సిటీ ఆడిటోరియంలో రిజిస్ట్రార్ విద్యాసాగర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం 2021-2022కి సంబంధించిన 55వ స్నాతకోత్సవం ఈనెల 2న ఆడిటోరియంలో నిర్వహిస్తున్నమని చెప్పారు. గవర్నర్, విశ్వవిద్యాలయం చాన్సలర్ అధ్యక్షతన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ముఖ్యఅతిథిగా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) నూతన డైరెక్టర్ జనరల్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (డిఎఆర్ఈ) కార్యదర్శి అయిన డాక్టర్ మంగీలాల్ జాట్ హాజరు కానున్నారన్నారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా సుమారు 830 మంది విద్యార్థులకు పట్టాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఇందులో 690 మంది యూజి, 154 మంది పిజి, పిహెచ్‌డి విద్యార్థులున్నారని పేర్కొన్నారు.

56 57వ స్నాతకోత్సవాన్ని నవంబర్‌లో నిర్వహిస్తానని దానికి అతిథిగా నిర్మల సీతారామన్ హాజరుకానున్నట్లు తెలిపారు.

1966లో మొదటి స్నాతకోత్సవం నుండి ఎంతోమంది గొప్ప ప్రముఖులు హాజరై ప్రసంగం చేశారని మొదటి స్నాతకోత్సవంలో సివిసి సుబ్రహ్మణ్యం హాజయరై య్యార ని తరువాత మాజీ ప్రధాన మంత్రులు పీవీ నరసింహా రావు, మన్మోహన్ సింగ్, ఇంద్ర గాంధీ, మాజీ ముఖ్య మంత్రిలు మర్రి చిన్నారెడ్డి, వెంగళరావు, రాజశేఖర్ రెడ్డి , అదేవిధంగా పలువురు శాస్త్రవేత్తలు స్వామినాథ చాలా మంది హాజరై విద్యార్థులకు పట్టాలు అందజేశారని తెలిపారు.

**32వేల మంది పట్టభద్రులు**

1966 నుంచి 2014 వరకు 32 వేల మంది యుజి 15 వేల మంది పిజి 9 వేల మంది పిహెచ్‌డి వ్యవసాయం దాని అనుబంధ రంగాల కోర్సుల్లో పట్టాలు పొందారని జానయ్య తెలిపారు.

ప్రస్తుతం తెలంగాణలో 7 వ్యవసాయ కళాశాలలు, 1 కమ్యూనిటీ సైన్స్ కళాశాల, రెండు వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలు, 9 పాలిటెక్నిక్‌లు, 15 పరిశోధన స్థానాలు ఉన్నాయన్నారు. అలాగే డాట్ సెంటర్లని కూడా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రాలుగా మార్చినట్లు జానయ్య వివరించారు.

# తమాషాలు చేస్తున్నారా?

- ప్రసంగాన్ని అడ్డుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ, కార్పొరేటర్లపై పొన్నం ఫైర్
- ఒక్క కార్డూ ఇవ్వలేదని కెసిఆర్ సర్కారుపై మంత్రి విమర్శలు
- బిఆర్ఎస్ నేతల ప్రతిఘటనతో సభలో ఉద్రిక్తత

3

# అమ్మాయ చేసి.. కోట్లు కొల్లగొట్టి

- అమ్మాయినంటూ కవ్వించి మగాళ్లకు గాలం
- ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెట్టేలా వల
- రూ. కోట్లు కొల్లగొడుతున్న ముఠాలు
- సైబర్ నేరస్థుల కొత్త పంథా
- రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరి అరెస్ట్
- గత నెలలో రూ.2.2 కోట్ల రిఫండ్
- అడిషనల్ సిపి విశ్వప్రసాద్ వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మాయమాటలతో అమాయకుల బ్యాంకు ఖాతాలను లూటీ చేస్తున్న సైబర్ నేరస్థులను నగర సైబర్ క్రైమ్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్‌లోనీ సీసీఎస్‌లో సైబర్ క్రైమ్స్ డీసీపీ ధార కవితతో కలిసి అడిషనల్ పోలీస్ కమిషనర్ పి.విశ్వప్రసాద్ మీడియాకు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశామన్నారు. మొదటి కేసులో.. నిజామాబాద్‌కు చెందిన చిక్కల సంతోష్(31) మొదట్లో ఎయిర్‌పోర్టులో గ్రౌండ్ క్యాప్టెన్‌గా పనిచేసేవాడు. అక్కడ ఏర్పడిన పరిచయాల ద్వారా ట్రావెల్ ఏజెన్సీ నెలకొల్పి నిరుద్యోగులను విదేశాలకు పంపించడం ప్రారంభించాడు. ఈ క్రమంలో ఏర్పడిన పరిచయాల మూలంగా కాంబోడియా దేశానికి నిరుద్యోగులను పంపడంతో పాటు ఉద్యోగ నిమిత్తం తాను కూడా వెళ్లి 45 రోజుల పాటు సైబర్ క్రైమ్‌లో శిక్షణ పొందాడు. అనంతరం ఇండియాకి తిరిగివచ్చి ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో సైబర్ నేరాలకు పాల్పడ్డాడు. అమ్మాయిలాగా పరిచయాలు పెంచుకుని, వారితో క్లోజ్‌నెస్ పెంచుకొని స్టాక్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెట్టించేవాడు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తికి ఇలాగే మొదట్లో అమ్మాయిలాగా పరిచయం చేసుకొని అనంతరం అతడితో స్టాక్ ట్రేడింగ్‌లో పెట్టుబడి పెట్టేలా ఒప్పించాడు. ఇదంతా నిజమేనని నమ్మిన సదరు బాధితుడు.. నిందితుడు చెప్పినట్లు ముందుగా రూ. 1.7 లక్షలు పెట్టుబడిగా పెట్టాడు. ఆ పెట్టుబడికి

**నన్ను కాకుండా ఎవరిని పెండ్లి చేసుకున్నా చంపేస్తా యువతికి మాజీ ప్రియుడు వార్నింగ్** 3



## పుత్తడి కాంతుల నడుమ
# శ్రావణ శోభ

ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని ఆదిలక్ష్మి సమేత శ్రీమన్నారాయణడి దర్శనం కోసం వేలాదిమంది భక్తులు బారులు తీరారు. అయ్యవారితో సమేతంగా అమ్మవారు బంగారు వస్త్రసాలతో భక్తులకు దర్శనం ఇచ్చారు. బంగారు పుష్పాలతో అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేకపూజలు, హోమాలు నిర్వహించారు. దేవాలయం ఫౌండర్ చైర్మన్ గౌరీశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, దేవాలయం పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. - ఎల్.బి.నగర్, ప్రభాతవార్త



## ఆర్థిక ఇబ్బందులు తాళలేక..
# వ్యాపారవేత్త ఆత్మహత్య

**మాదాపూర్, ఆగస్టు1 ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందులతో వ్యాపారవేత్త దుర్గం చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ తిరుమలగిరికి చెందిన వ్యాపారవేత్త చంద్రేష్ జైన్ (34) వ్యాపారంలో నష్టపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులతో పాటు గత కొద్ది రోజుల క్రితమే తండ్రి చనిపోవడంతో తీవ్ర మనస్థాపం చెందాడు. దీంతో చంద్రేష్ జైన్ గురువారం దుర్గం చెరువు వద్దకు వచ్చిన ఆయన చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆయన కనబడకుండా పోవడంతో అతని కుటుంబ



సభ్యులు గురువారం అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా జైన్ మృతదేహం శుక్రవారం ఉదయం దుర్గం చెరువులో తేలుతూ కనిపించడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న మాదాపూర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మట్టి తవ్వారు.. ఇంటి ముందే వదిలేశారు



తిలక్‌నగర్ సిగ్నల్ వద్ద డ్రయినేజి పైపు లైన్ ఏర్పాటు కోసం జిహెచ్ఎంసి సిబ్బంది తవ్వి వదిలేసిన మట్టితో ప్రధాన రహదారి వెంట పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పక్కనే ఉన్న ఓ ఇంటి ముందు ఉన్న మట్టి దిబ్బలతో ఆ కుటుంబం రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సిబ్బంది నిర్వాకం మూలంగా సర్కస్ ఫీట్లు చేస్తూ వెళ్లాల్సి వస్తోందని స్థానికులు మండిపడుతున్నారు.

## లచ్చిరెడ్డి అక్రమాలపై విచారణ జరిపించాలి

**సైఫాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** గత నెల 29వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ల పదోన్నతుల్లో నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని, ప్రమోషన్ పొందిన వి.లచ్చిరెడ్డి అక్రమాలపై విజిలెన్స్ డిజితో విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకుని అర్హులకు న్యాయం చేయాలని


మాట్లాడుతున్న రాచాల యుగంధర్‌గౌడ్

బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 4 ఏళ్ళకుపైగా పరారులో ఉన్న లచ్చిరెడ్డికి నిబంధనలకు వ్యతిరేకంగా కోటి రూపాయలు ప్రభుత్వం వేతనం చెల్లించడమే కాకుండా అక్రమంగా పదోన్నతి ఏలా ఇచ్చారని రెవిన్యూ అధికారులను ప్రశ్నించారు. లచ్చిరెడ్డి తాను యూనియన్ నాయకుడినని చెప్పుకుంటూ సిసిఎల్‌ఏను అడ్డాగా చేసుకుని వివిధ సెక్షన్‌లలో ఉన్న ఉద్యోగులతో కుమ్మక్కై తనకు ముందు ఉన్న అర్హులను తప్పించి అర్హతలేని లచ్చిరెడ్డి ప్రమోషన్ పొందారని ఆయన ఆరోపించారు. లచ్చిరెడ్డి అక్రమాలపై తక్షణమే విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జెఎసి నాయకులు బడేసాబ్, వి.వి.గౌడ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారునికి నాణ్యమైన విద్యుత్ సరఫరా
### టిజిఎస్‌పిడిసిఎల్ ఆపరేషన్స్ డైరెక్టర్ నర్సింహులు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ప్రతి వినియోగదారునికి నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరాయే లక్ష్యంగా పనిచేస్తున్నామని టిజిఎస్‌పిడిసిఎల్ ఆపరేషన్స్ డైరెక్టర్ ఎన్.నర్సింహులు అన్నారు. ఈమేరకు శుక్రవారం నగరంలోని పలుప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఫీడర్ల వారీగా లోటెన్షన్ (ఎల్‌టి)నెట్‌వర్క్‌ను తనిఖీ చేశారు. ముఖ్యంగా వె ం ఎ ా ది ఎ ట్ న ం ఏ రి య ా ల ో ని న రోజినిదేవిఐఆనవత్రి సబ్‌స్టేషన్‌కు సంబంధించి పోలీస్ మెస్ 11కేవీ ఫీడర్, హుమాయిన్‌నగర్ 11కేవి ఫీడర్‌ను దాదాపు 5కిలోమీటర్ల లైన్‌ను


ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

పోల్‌టుపోల్ తిరుగుతూ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్, ఎబిస్విచ్‌లు వంటివి తనిఖీ చేశారు. కొన్నిచోట్ల ఎల్‌టి లైన్లస్థానంలో ఎబికేబుల్‌వేసి ఎలాంటి లూస్‌కాంటాక్ట్ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అంతరాయాలకు గల కారణాలను గుర్తించే పనిలో భాగంగా ఈస్పెషల్ డ్రైవ్ చేపట్టాని ఈనెల 7వరకు తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. అలాగే ఆయా ప్రాంతాల్లోని వినియోగదారులతో సంభాషించి వారి నుంచి సలహాలు సూచనలు స్వీరించారు. ఈతనిఖీల్లో డైరెక్టర్‌తోపాటు ఎస్ఈ వెంకన్న, డిఈ సుదీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్ గౌడ్ సేవలు చిరస్మరణీయం

**జీడిమెట్ల, ఆగస్టు 1, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సహృదయులు కూన వెంకటేష్ గౌడ్ సేవలు, జ్ఞాపకాలు చిరకాలం ప్రజల మదిలో మేదిలే విధంగా తన కుమారులు కూన శ్రావణ్ గౌడ్, కూన గౌరిశంకర్ గౌడ్ తన కుటుంబ సభ్యులు గాజులరామారంలో కెవిఎస్ కన్వెన్షన్‌లో కూన వెంకటేష్ గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు


కూన వెంకటేష్ గౌడ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న శ్రీశైలం గౌడ్

చేశారు. శుక్రవారం కూన వెంకటేష్ గౌడ్ జన్మదినం సందర్భంగా కెవిఎస్ కన్వెన్షన్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కూన అంత్తయ్య గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం సహృదయులు కూన వెంకటేష్ గౌడ్ జ్ఞాపకార్ధంగా తన కుమారులు శ్రీశ్రీ వెంకటేశ్వరా స్వామి దేవాలయానికి బంగారు తోరణలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, కూన కుటుంబ సభ్యులు, నాయకులు, ప్రజలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బలోపేతానికి ఐక్యంగా కష్టపడాలి
### మాజీ మంత్రి సబితారెడ్డి

**నార్సింగి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీని మరింత పటిష్టం చేసేందుకు నాయకులంతా సమన్వయంతో కష్టపడాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ్ల నేతృత్వంలో నూతనంగా నియమింపబడ్డ యువజన విభాగం నాయకులకు సబితారెడ్డి చేత నియామక పత్రాలు


సబితారెడ్డిని కలిసిన మణికొండ టిఆర్ఎస్ యువజన నేతలు

అందజేయించారు. ఈ సందర్భంగా నాయకులందరిని ఉద్దేశించి సబితారెడ్డి మాట్లాడుతూ పార్టీ ఉంటేనే మనకు గుర్తింపు వస్తుందని, పార్టీని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కలిసికట్టుగా కష్టపడాలన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో సైతం సత్తా చాటాలని తెలిపారు. ప్రతీ ఇంటికి బిఆర్ఎస్ నాయకులు వెళ్లాలని, గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో జరిగిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనను విడమర్చి వివరించి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఏడాదిన్నర అవుతున్న ఎన్నికల హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయడం లేదని, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలయాపన చేస్తుందని ఎద్దేవ చేశారు. గ్రామీణ ప్రజలందరికి బిఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీల పట్ల పూర్తి అవగాహన వచ్చిందని, ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా? కారు గుర్తుపై ఓట్లేసి, బిఆర్ఎస్‌ను గెలిపించుకుందామా? అని ఎదిరి చూస్తున్నారన్నారు. యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా సుమన్, ఉపాధ్యక్షులుగా ప్రవీణ్, తిరుపతి, కార్యదర్శిగా శ్రవణ్, క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులుగా జయరాం, ప్రధాన కార్యదర్శిగా శ్యాం సుందర్, ఉపాధ్యక్షులుగా బెన్ని, కార్య నిర్వాహక కార్యదర్శిగా ప్రమోద్, కార్యదర్శిగా కృపాకర్ తదితరులకు సబితారెడ్డి, కార్తిక్‌రెడ్డిలు నియామక పత్రాలు ఇచ్చి అభినందించారు.

## షీటీమ్ పనితీరుపై అవగాహన

**నార్సింగి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మహిళల భద్రత కోసం "షీటీమ్" చేస్తున్న కృషిపై శుక్రవారం నార్సింగి పోలీసులు భవన నిర్మాణ మహిళా కార్మికులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీమ్ ప్రతినిధి, ఎఎస్ఐ నర్సిహ్మారెడి మాట్లాడుతూ ఇళ్లు, బడులు, బస్టాపులు, ప్రధాన కూడళ్లు, పని చేసే కార్యాలయాలు, భవన నిర్మాణ సంస్థలు ఇలా అన్ని ప్రాంతాలలో మహిళలకు భద్రత కల్పించేందుకు అవిరాళంగా పని చేస్తున్నాయన్నారు. షీటీంలు ఏర్పాటు చేసిన తరువాతా చాలా వరకు ఆకతాయిలు చట్ట పరిధిలో శిక్షలు అనుభవిస్తున్నారని తెలిపారు. ఐదేళ్ల చిన్నారి నుంచి 60.ఏళ్ల ముదుసలి వరకు ఎవరైనా తమకు పురుషుల నుంచి ఎదురయ్యే అసభ్యకరమైన చర్యలను షీటీం దృష్టికి తీసుకు రావాలని సూచించారు. తల్లులు తమ బిడ్డలకు అసభ్యకరమైన స్పర్శల గురించి అవగాహన కల్పించాలని సూచించారు.

# బోరబండ నుంచి హైటెక్ సిటీకి రహదారి విస్తరణ

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 1, ప్రభాతవార్త :** చెరువులను పరిరక్షించటంతో పాటు రహదారులను వెడల్పు చేస్తూ ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేలా చూస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. శుక్రవారం సున్నం చెరువులో జరుగుతున్న అభివృద్ధి పనులను, గాయిత్రినగర్ నాలాను స్థానిక కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్‌తో కలిసి పరిశీలించారు. సున్నం చెరువు నుంచి బోరంబడ సైట్ 3 వరకు ఉన్న రహదారి వెడల్పు చేయాలని సైట్ 3 నుంచి బోరబండ ఫంక వరకు అక్కడి నుంచి గ్లాస్ ఫ్యాక్టరీ మీదుగా అల్లాపూర్, గాయిత్రినగర్ కల్వర్టు వరకు వెడల్పు చేయటంతో పాటు ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించాలన్నారు. బోరబండ బస్టాండ్‌ను సారథి కోఆరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రధాన రహదారిలో ఖాళీగా ఉన్న స్థలంలో ఏర్పాటు చేసేందుకు తగిన విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నిత్యం మోతీనగర్ ప్రధాన రహదారిని బోరబండ చౌరస్తా, సైట్3, సున్నం చెరువు వరకు ఉదయం సాయంత్రం వేళల్లో గంటల కొద్ది ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంటంతో రహదారి పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం నుంచి కొంతమంది


సున్నం చెరువు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్.

రహదారి వెంబడి ఉన్న నిర్మాణాలు నష్ట పరిహారం కింద చెక్కులు కూడా తీసుకున్నారని వాటి గుర్తించి పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. గాయిత్రినగర్ పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా త్వరలోనే వాటి పరిష్కారానికి కాలనీలో తాను స్వయంగా వచ్చి కాలనీవాసులతో సమావేశంలో పాల్గొంటానని హామీ ఇవ్వగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ గౌసుద్దీన్, గాయిత్రినగర్ అధ్యక్షులు కృష్ణారావు, వెంకటరమణ, సంజీవరెడ్డి, లక్ష్మి, జావేదుద్దీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### రోస్టర్ విధానాన్ని సవరించకపోతే
# సిఎం ఇంటిని ముట్టడిస్తాం


సమావేశంలో మాట్లాడుతున్న మందాల భాస్కర్

**సైఫాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 40 లక్షల మంది మాల సామాజిక వర్గానికి అన్యాయం చేసే రోస్టర్ విధానాన్ని సిఎం రేవంత్‌రెడ్డి తక్షణమే సవరించాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జెఎసి డిమాండ్ చేసింది. లేని పక్షంలో లక్షలాది మందితో రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని జెఎసి హెచ్చరించింది.

శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెఎసి ఛైర్మన్ డా.మందాల భాస్కర్, గౌరవ అధ్యక్షుడు చెరుకు రాంచందర్, గ్రేటర్ హైదరాబాద్ ఛైర్మన్ బేర బాలకిషన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జివో నెంబరు 99 వల్ల రోస్టర్ విధానంతో మాల సమాజం పూర్తిగా నష్టపోతున్నదని, దీంతో నేడు రాష్ట్ర వ్యాప్తంగా మాలలు అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలు, అంబేడ్కర్ విగ్రహాల వద్ద నిరసన ప్రదర్శనలు చేయడం జరిగిందన్నారు. రేవంత్‌రెడ్డి మాల సామాజిక వర్గానికి న్యాయం చేసేంతవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన మాలలపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకోవాలని కోరారు. సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను సిఎం ఏమాత్రం పాటించలేదని, పార్లమెంట్‌లో బిజెపి వర్గీకరణ బిల్లు పెట్టకుండా స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం సుప్రీంకోర్టు ద్వారా వర్గీకరణ చేయించుకోవచ్చునని గైడ్‌లైన్స్ ఇప్పించిందని వారు ధ్వజమెత్తారు.

### ఉద్యోగుల ఇళ్ల స్థలాల కోసం
# న్యాయ పోరాటం

**గచ్చిబౌలి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** గోపన్‌పల్లిలోని టిఎన్‌జిఓ ఉద్యోగుల ఇళ్ల స్థలాల కోసం న్యాయపోరాటానికి దిగుతామని, బిటిఎన్‌జిఓ ఉద్యోగుల కోసం కేటాయించిన భుమి ఆక్రమణపై చేపడుతున్న శాంతియుత నిరసనను కొనసాగిస్తామని టిఎన్‌జిఓ జెఎసి, బిటిఎన్‌జిఓ నాయకులు తేల్చి చెప్పారు. భాగ్యనగర్ టిఎన్‌జిఓ హౌజింగ్ సొసైటీ ఆధ్వర్యంలో గోపన్‌పల్లిలో చేపడుతున్న నిరసన దీక్ష 18వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శుక్రవారం టిఎన్‌జిఓ జెఎసి నాయకులు నిరసన శిబిరానికి హాజరై ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్యోగ సంఘాల జెఎసి రాష్ట్ర చైర్మన్, టీఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్‌పల్లిలో ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగుల కోసం కేటాయించిన భూమిని నేడు కొంతమంది కోర్టు అర్డర్ పేరుతో ఆక్రమించుకుంటున్నారని వాపోయారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ స్థలంగా ఉన్న భూమి ప్రస్తుత ప్రభుత్వం లో ప్రైవేటు స్థలంగా ఏ విధంగా మారిందని ప్రశ్నించారు. భాగ్యనగర్ టిఎన్‌జిఓ అసోసియేషన్ ఉద్యోగులు తమ జీవితకాలం ఉద్యోగ విధులు నిర్వహించారని, దశాబ్దాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. పక్కనే తోటి ఉద్యోగులు సొంత ఇళ్లు కట్టుకొని సంతోషంగా ఉంటే తమ ఉద్యోగులు మాత్రం ఇళ్ల స్థలం కోసం రాత్రింభవళ్లు పోరాడవలసి వస్తుందన్నారు.

గోపన్‌పల్లిలోని భాగ్యనగర్ టిఎన్‌జిఓ ఉద్యోగుల భూమి కోసం త్వరలో ముఖ్యమంత్రిని కలిసి విన్నవిస్తామని అన్నారు. భాగ్యనగర్ టిఎన్‌జిఓ హౌజింగ్ సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగుల కోసం గోపన్‌పల్లి సర్వే నెంబర్లు 36,37లలో 428 ఎకరాలను నాటి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇందులో సర్వే నెంబరు 36లోని 142 ఎకరాల భూమిలో కోర్టు అర్డర్ పేరుతో రాత్రికి రాత్రే 18 ఎకరాలకు ఫెన్సింగ్ వేశారని వాపోయారు. ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన భూమి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తుందని వాపోయారు. 142 ఎకరాల భూమిపై కోర్టు స్టేటస్ కో ఉన్నా సైతం రెవెన్యూ అధికారులు సర్వే చేసి ప్రైవేటుకు అప్పజెప్పారని, అటు ప్రభుత్వానికి, ఇటు బిటిఎన్‌జిఓలకు ఎక్స్‌పార్టీ ఇవ్వకుండా చేశారని వాపోయారు. ఈ విషయమై రెవెన్యూ మంత్రిని కలిసి విన్నవిస్తే న్యాయపోరాటం ద్వారా సమస్య పరిష్కరించుకోవాలని సూచించారన్నారు.

ఉద్యోగుల ఇళ్ల స్థలాల కోసం న్యాయ పోరాటం చేపడుతామని, ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు నిరసన దీక్షను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరి వెంకటేష్, వివిధ జిల్లాల ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నాలాల్లో ఆటంకాలు ఉండకూడదు
### హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** నాలాల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో నాలాలు,చెరువులను పరిశీలించారు. మొదటగా బోరబండ, సున్నం చెరువు ప్రాంతాలను పరిశీలించారు. సున్నం చెరువు ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో వరద నీరు సున్నం చెరువులో కలిసేలా మురుగు నీరు కిందకు పోయేలా నాలాల నిర్మాణం ఉండాలని సూచించారు. అల్లాపూర్, బోరబండ డివిజన్లు కలుపుతూ సాగే నాలాలను విస్తరిం చాలన్నారు. పద్మావతి నగర్ వద్ద నాలాను ఆక్రమించి ఇటీవల నిర్మించిన షెడ్డులను తొలగించాలని


ఎల్బీనగర్ చింతల్‌కుంట వద్ద భూగర్భ పైప్‌లైన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

స్థానికులు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. సున్నం చెరువును పునరుద్ధరణ పనులను బోరబండ, అల్లాపూర్ కార్పొరేటర్లు బాబా ఫసియుద్దీన్,సబీహా బేగం స్వాగతించారు. నాలాలను కూడా త్వరితగతిన వెడల్పు చేయాలని కోరారు. సున్నం చెరువు పై భాగంలో కూడా రోడ్డు వస్తె అయ్యప్ప సొసైటీ రోడ్డులోని వంద అడుగుల రహదారికి సులభంగా చేరుకోవచ్చునని స్థానికులు అన్నారు. ఈ ప్రతిపాదనను పరిశీలిస్తామని కమిషనర్ చెప్పారు.


రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

## 3.16 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ
### మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

**సైదాబాద్, ఆగష్టు 1 ప్రభాతవార్త:** ఇందిరమ్మ రాజ్యంలో పేదలు సుభిక్షంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతి నెల 3.16 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తుందని ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఎల్‌బినగర్ నియోజవర్గానికి చెందిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎల్‌బినగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మధుయాష్కీతో కలసి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రేషన్ కార్డు అంటే ఒక ప్రతం మాత్రమే కాదని, అది మీ ఆత్మ గౌరవం అని అన్నారు. రాష్ట్రంలో ఈ రోజు వరకు 98.43 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, ప్రజా ప్రభుత్వం కొత్తగా 5.6లక్షల కార్డులను ఇచ్చిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని, తాము ఇస్తుంటే చూసి ఓర్వలేకపోతున్నారని అన్నారు. బిఆర్ఎస్, బిజెపిలకు స్థానిక సంస్థల ఎన్నికల భయం పట్టుకుందని, తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చేసి వారికి నిద్రపట్టడం లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకే తమ ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో రూ.1.53 లక్షల కోట్లు కట్టిందని, ఇంకా కట్టాల్సింది చాలా ఉందన్నారు. ఒకేసారి 25.35లక్షల రైతులకు రూ.20,616 కోట్ల రుణ మాఫీ చేసి అన్నదాతలకిచ్చిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నామని, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10లక్షలకు పెంచడం జరిగిందని, 19 నెలల కాలంలోనే సిఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.1400 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, బొగ్గారపు దయానంద్, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సుజాత నాయక్, మాజీ కార్పొరేటర్ లక్ష్మి ప్రసన్నగౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు తక్షణమే చెల్లించాలి

**ధర్నాచౌక్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14లక్షల మంది కాలేజీ విద్యార్థుల స్కాలర్‌షిప్పులు, ఫీజు బకాయిలు తక్షణమే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, సీపీఐ జాతీయ నాయకులు నారాయణ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ అధ్యక్షతన ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో వేలాది మంది విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధులుగా హాజరై వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి 20 నెలలు గడిచిపోతున్నా విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్ కోసం ఒక్కరూపాయి కూడా విడుదల చేయలేదని ధ్వజమెత్తారు. ఫీజు బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ఎత్తివేసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, అందులో భాగంగానే ట్రస్ట్ బ్యాంకు ఏర్పాటుచేసి, దాని ద్వారా ఫీజులు చెల్లిస్తామని కొత్త నాటకానికి తెర లేపుతున్నారని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ట్రస్ట్ బ్యాంకు ఏర్పాటుకు అంగీకరించబోమని, తక్షణమే ట్రస్ట్ బ్యాంకు ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కాలేజి హాస్టల్స్‌లో, గురుకుల పాఠశాలలో సీట్లు రాక చాలా మంది విద్యార్థులు చదువు మానుకొంటున్నారని, బీసీ విద్యార్థుల కోసం 119 బీసీ గురుకులాలను, 100 బీసీ కాలేజీ హాస్టళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవటం ఈ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన పథకాలను అమలుచేయకుండా నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం బీసీ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యాన్ని వీడాలని, తక్షణమే ఫీజు బకాయిలు, స్కాలర్‌షిప్పులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ ఎస్సీ ఎస్టీ గురుకుల పాఠశాలలో సీట్లు లభించక తెలుగు సంక్షేమ భవన్ చుట్టూ రోజుల తరబడి ప్రజలు తిరుగుతున్నారని, వసతి సౌకర్యం ఉన్నచోట అదనపు సెక్షన్‌లు ప్రారంభించాలని, ప్రతి క్లాసులో 20శాతం సీట్లు అదనంగా పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కమీషన్ మాజీ ఛైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పగడ సుధాకర్, నందగోపాల్, చంద్రశేఖర్‌గౌడ్, ప్రసాద్, రాందేవ్, ప్రసాద్, మణీష్, నరేష్‌గౌడ్, శివముదిరాజ్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.


ధర్నాలో నినాదాలు చేస్తున్న ఆర్.కృష్ణయ్య, నారాయణ, దాసోజు శ్రవణ్ తదితరులు

### సంక్షేమాభివృద్ధి పనులపై
# కమిషనర్ శరత్‌చంద్ర సమీక్ష



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కమీషనర్ శరత్‌చంద్ర

**నార్సింగి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న సంక్షేమాభివృద్ధి పనులపై శుక్రవారం కమిషనర్ శరత్‌చంద్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక, ఇందిరమ్మ ఇళ్ల రీవేరిఫికేషన్, నూతన రేషన్ కార్డుల విచారణ, చేయూత పెన్షన్ ఫేస్ రికగ్నైజేషన్ ప్రక్రియ, ఋతుపవన అత్యవసర బృందం కార్యాచరణ ప్రణాళిక, వివిధ వార్డులలో పారిశుధ్య పనుల నిర్వాహణ, ట్రేడ్ లైసెన్సు, జనన-మరణ ధృవీకరణ పత్రాల జారీ, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సి సర్టిఫికెట్ల విడుదల, అక్రమ నిర్మాణాలపై చర్యలు, ప్రచార పన్నుల వసూల్లు, కోర్టు కేసులు, మహిళా సంఘాల ద్వారా స్కూల్ యూనిఫాంల తయారీ, నూతన సంఘాల ఏర్పాటు, భువన్‌జియో ట్యాగింగ్, ఆస్తిపన్ను వసూళ్లు, ఇంజనీరింగ్ పనుల పురోగతి, నూతన పనులు చేపట్టుట, వీధి దీపాల నిర్వాహణ, నూతన లైట్లు ఏర్పాటు , మరమ్మత్తులు చేయడం, వన మహోత్సవం వంటి కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులపై కమీషనర్ శరత్‌చంద్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది అందరూ సమన్వయం చేసుకుంటూ అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజల ఇబ్బందులను త్వరగా తీర్చేందుకు అధికారులంతా జవాబుదారి తనంతో పని చేయాలన్నారు. ముఖ్యంగా మంచినీరు, వీధి దీపాలు, డ్రైనేజి, రోడ్లు వంటి సమస్యలకు తొలి ప్రాధాన్యతనివ్వాలని స్పష్టం చేశారు.

## మహిళా డాక్టర్ అదృశ్యం

**హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ఓ మహిళా డాక్టర్ తన తల్లిదండ్రులతో గొడవపడి అదృశ్యమైంది. ఈ ఘటన హైదరాబాద్ నగరంలో చోటు చేసుకుంది. దమ్మాయిగూడకు చెందిన డాక్టర్ శిరిష అమీర్‌పేటలోని వెల్‌నెస్ సెంటర్‌లో విధులు నిర్వర్తిస్తుంది. అయితే తన ఫ్రెండ్ ఆంథోనీకి బ్యాంకు లోన్ విషయంలో సహాయం చేసింది. అప్పట్నుంచి శిరిషతో ఆమె తల్లిదండ్రులు గొడవ పడుతున్నారు.ఈ క్రమంలో జులై 29న విధులకు వెళ్తున్నానని ఇంటి నుంచి వెళ్లిపోయిన శిరిష ఇప్పటి వరకు తిరిగి రాలేదు. దీంతో అమీర్‌పేటలో నివాసం ఉంటున్న ఆమె పేరెంట్స్ ఎస్సార్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మీరు ఎప్పుడైతే తనతో గొడవ పడకుండా ఉంటారో అప్పుడే తాను ఇంటికి వస్తానని తల్లిదండ్రులకు శిరిష మేసేజ్ చేసినట్లు పేర్కొన్నారు.

## ఫోరెన్సిక్ సైన్స్‌లో ఉచిత శిక్షణ

**హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఫోరెన్సిక్ సైన్స్‌లో 'కెరీర్ అవకాశాలు ఉద్భవిస్తున్న ధోరణులు' అనే అంశంపై ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ చరణ్, ఓయూ ఫోరెన్సిక్ సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.సౌమ్య ప్రారంభించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని వివిధ కళాశాలల నుండి అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జి. విజయ చరణ్ మాట్లాడుతూ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లను సులభతరం చేయడం, విద్యార్థుల నైపుణ్య అభివృద్ధిని పెంచడం మరియు విదేశాలలో చదువుకునే అవకాశాలపై అవగాహన కల్పించడం. డిజిటల్ ఫోరెన్సిక్స్ మరియు ఫోరెన్సిక్ సైకాలజీ వంటి ప్రత్యేక రంగాల నుండి ఫోరెన్సిక్ శాస్త్రవేత్తలు, క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేటర్లు వంటి సాంప్రదాయ స్థానాల వరకు వివిధ రకాల ఉద్యోగ ఎంపికల గురించి అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమం ఉద్దేశించబడిందని పునరుద్ఘాటించారు. ఫోరెన్సిక్ శాస్త్రవేత్తలు, క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేటర్‌ల వంటి సాంప్రదాయ పాత్రల నుండి డిజిటల్ ఫోరెన్సిక్స్ ఇతర రంగాల వంటి ప్రత్యేక ప్రాంతాల వరకు విభిన్న కెరీర్ మార్గాలపై అవగాహన తీసుకురావడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని ఆమె వివరించారు. రిసోర్స్ పర్సన్ షెర్లాక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్సెస్ సిఈఓ డైరెక్టర్ రంజీత్ సింగ్. ఫోరెన్సిక్ సైన్స్‌లో విస్తృత శ్రేణి కెరీర్ ఎంపికలు మరియు అత్యాధునిక పరిణామాలపై దృష్టిని ఆకర్షించడం ఈ కార్యక్రమం యొక్క ప్రాథమిక లక్ష్యం, ఇది ఈ డైనమిక్ రంగంలో నైపుణ్యం కలిగిన నిపుణుల కోసం అర్హత కలిగిన కార్మికుల అవసరాన్ని హైలైట్ చేస్తుంది. కొత్త టెక్నాలజీలను స్వీకరించడం ద్వారా సైన్స్, దర్యాప్తు సమస్య పరిష్కారం పట్ల మక్కువ ఉన్న వ్యక్తుల కోసం డైనమిక్ ప్రతిఫలదాయకమైన కెరీర్ మార్గాన్ని హైలైట్ చేయాలని డాక్టర్ సౌమ్య తన సందేశంలో వ్యక్తం చేశారు.

## జలమండలి ఎన్నికల్లో అఖండ విజయం సాధించాలి
### మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపు

**సైఫాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** కొన్ని దశాబ్దాలుగా కార్మికుల పక్షాన పోరాడుతున్న కాంగ్రెస్ అనుబంధ మూడు జలమండలి యూనియన్‌ల ఐక్యత చారిత్రాత్మకమని, ఉద్యోగుల, కార్మికుల సంక్షేమం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కలిసి కట్టుగా పనిచేయాలని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ కోరారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠాన వర్గం పిలుపు మేరకు మధుయాష్కిగౌడ్


సమావేశంలో పాల్గొన్న మహేష్‌కుమార్‌గౌడ్, మధుయాష్కిగౌడ్,

అధ్యక్షతన శుక్రవారం ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో 3 జల మండలి యూనియన్‌ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షుడు, టిపిసిసి ప్రచార కార్యదర్శి మధుయాష్కిగౌడ్, యూనియన్ అధ్యక్షుడు సి.సతీష్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, హైదరాబాద్ వాటర్ వర్క్స్ అండ్ సివరేజ్ కంగర్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి, ట్రేడ్ యూనియన్ సీనియర్ నాయకుడు, తెలంగాణ వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కళ్లెం రాజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుయాష్కిగౌడ్ మాట్లాడుతూ జలమండలిలో జరిగే ఎన్నికల్లో మూడు కాంగ్రెస్ అనుబంధ యూనియన్‌లు, ముస్లిం, ఎస్సీ, ఎస్టీ, బిసి యూనియన్‌ల మద్దతుతో కలిసి కట్టుగా పోటీ చేయాలని నిర్ణయించడం చారిత్రకమన్నారు. జలమండలి ఉద్యోగులు, కార్మికుల సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారిస్తానని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో అందరూ ఐక్యంగా పాల్గొని భారీ మేజారిటితో విజయం సాధించాలని


జెండా ఆవిష్కరిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

## మహాగర్జనను విజయవంతం చేయాలి

**ముషీరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఈనెల 13వ తేదీ ఎల్ బి స్టేడియంలో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల మహాగర్జన కార్యక్రమంను విజయవంతం చేద్దామని ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ, వీహెచ్‌పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం కవాడిగూడలోని అంబేద్కర్ బస్తీలో ఎంఆర్‌పీఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ కవాడిగూడ డివిజన్ అధ్యక్షులు గురకు నాగేష్‌మాదిగ, ఎంఎస్‌పీ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ మాదిగ, సీనియర్ నాయకులు కలవల కుమారస్వామి మాదిగ, వీహెచ్‌పీఎస్ నాయకులు సన్నీడెల్ మాదిగ, అంతేటి నరసింహమాదిగ, సురేష్‌మాదిగ, మీసాల శంకర్ మాదిగ, పాపిడి రాజుమాదిగ తదితరులు పాల్గొన్నారు.


నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియచేస్తున్న దత్తాత్రేయ

## ఘనంగా కవాడిగూడ కార్పొరేటర్ వివాహం

**ముషీరాబాద్, ఆగస్ట్ 1, ప్రభాతవార్త:** ముషీరాబాద్ నియోజకవర్గం, కవాడిగూడ డివిజన్ కార్పొరేటర్ జి.రచనశ్రీ వివాహం శుక్రవారం రాజరాజేశ్వరి గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి, ముషీరాబాద్ డివిజన్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్, రాంనగర్ కార్పొరేటర్ రవిచారి, హైదరాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు భరత్‌గౌడ్, బీజేపీ ముషీరాబాద్ నాయకులు కోవా రాహుల్, రమేష్‌రాం, పూసరాజు, నవీన్‌గౌడ్, సలంద్రి శ్రీనివాస యాదవ్, గడ్డం నవీన్, రాంరెడ్డి, పరిమళ కుమార్, మహేందర్‌బాబు తదితరులు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే.

**హయత్ నగర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**
ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో హయత్ నగర్ మహాగాయత్రీ నగర్ లో ముద్దంపరమేష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన బేడా బుడగ జంగం సభ్యులు దాదాపు 80 మంది బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజ లను మోసం చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, పార్టీ డివిజన్ కమిటీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, మల్లీశ్వరి, భాస్కర్ సాగర్, గుడాల మల్లేష్ పాల్గొన్నారు.

### పేదల పక్షాన ఎల్లప్పుడూ పోరాటం : రవీంద్ర చారి

**హయత్ నగర్, ఆగస్టు 1 ప్రభాతవార్త :**
ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా... పేదల పక్షాన సీపీఐ పోరాడు తుందని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. రావి నారాయణరెడ్డి కాలనీ లోని పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అబ్దుల్లాపూర్ మెట్టు మండల సమితి కౌన్సిల్ కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ... ప్రభుత్వాలు మారిన పేదల బతుకులు మారడం లేదన్నారు. సంక్షేమ పథకాల అములు కోసం ప్రజల పక్షాన నిలబడి అనునిత్యం సీపీఐ పోరడుతోందని గుర్తు చేశారు. రేవంత్ సర్కార్ చేస్తున్న అభివృద్ధి పనులు అభినందనీయమ న్నారు. పెండింగ్ ఫీజులను, పెండింగ్ పెన్షన్ లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నూతన మండల కార్యదర్శిగా అజ్మీర్ హరిసింగ్ నాయక్, సహాయ కార్యదర్శి గా కేతరాజు నర్సింహా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొంతం మాధవ రెడ్డి, నాయకులు దిగోజు వేణు గోపాలచారి, కాటి అరుణ, వట్టి నవనీత, తైలిమధు పాల్గొన్నారు.

### రాచకొండ పోలీసుల కోసం ఉచిత వైద్య శిబిరం

రాచకొండ సిపి సుదీర్ బాబు



**నేరెడ్ మెట్, రాచకొండ కమిషనరేట్ ఆగస్టు 1 (ప్రభాతవార్త):**
పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడినదిగా ఉండటంతో ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంపై దృష్టిపెట్టాలని రాచకొండ పోలీసు కమిషనర్ సుదీర్ బాబు సూచించారు. రాచకొండ భద్రత మండలి ఆధ్వర్యంలో బుధవారం అంబర్పేటలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం రెండో విడత ప్రారంభమైంది. ఈ శిబిరంలో అంబర్పేట, ఎల్బీ నగర్, మహేశ్వరం ప్రాంతాల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన ఆసుపత్రుల్లో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి, మెడికవర్, ఐ అగర్వాల్ కన్ను ఆసుపత్రి, సౌజన్య దంత ఆసుపత్రి ఉన్నాయి. వైద్య నిపుణులు శరీరానికి సంబంధించిన వివిధ సమస్యలను ముందుగా గుర్తించి నివారణ మార్గాలు సూచించారు. డాక్టర్ కల్పన క్యాన్సర్ పై అవగాహన కల్పించగా, డాక్టర్ సురేష్ రెడ్డి గుండె సంబంధిత సమస్యల పరిష్కార మార్గాలను వివరించారు. మహిళా సిబ్బందికి ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా భద్రతాధికారి ఉషారాణి, రవాణా విభాగాధికారి శ్రీనివాసులు, ముఖ్య కార్యాలయాధికారి శ్యాంసుందర్, భద్రత మండలి సమన్వయకర్త సావిత్రి, వైద్యులు సరిత, అచ్యుతరావు, పోలీసు ఉద్యోగ సంఘ ప్రతినిధులు భద్రారెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరం గురువారం కూడా కొనసాగనుందని సీపీ సుధీర్ బాబు తెలిపారు.

### నూతన ఇన్స్పెక్టర్ రవికుమార్‌కు సన్మానం



**తుర్కయంజాల్ ఆగస్టు 1( ప్రభాతవార్త)**
ఆదిభట్ల పోలీస్ స్టేషన్ కు నూతనంగా నియమితులైనటువంటి ఇన్స్పెక్టర్ రవికుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన బిజెపి ఎస్సిమోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్ తర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి బిజెపి సీనియర్ నాయకులు గంట ప్రభాకర్ రెడ్డి, మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి నందగిరి సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

### ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని వినతి



**తుర్కయంజాల్ ఆగస్టు1, ప్రభాతవార్త :**
హామీలను త్వరగా అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల వినతి పత్రం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో జనహిత పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని కలిసి కొంతం యాదిరెడ్డి బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న సమావేశంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మరియు కొంతం యాది రెడ్డి బృందాన్ని దగ్గరుండి తీసుకెళ్లి స్వయంగా వారికి పరిచయం చేసి సమస్యను చెప్పుకోవడానికి ఎంతగానో సహకరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపిన కొంతం యాదిరెడ్డి. వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను త్వరగా అమలు చేయాలని ఉద్యమకారులు ఆయనను కోరారు. మొదటి నుంచి ఉద్యమకారుల పట్ల సానుకూలంగా ఉన్న ఎమ్మెల్యే గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గిగినీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షులు జోరుక రామ్ ముదిరాజ్, తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు అందేకర్, బాబూలాల్, జ్ఞానటి మహిపాల్, తదితరులు ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని నటరాజన్ మీనాక్షి గారికి మెమొరండం ఇచ్చారు.

## మార్కెట్లను ఆధునాతనంగా తీర్చిదిద్దడానికి కృషి : చైర్మన్ చేకోలేకర్ లక్ష్మీ

**మలక్ పేట,ఆగస్టు 1, ప్రభాతవార్త:**
హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని అన్ని మార్కెట్లను ఆధునిక సౌకర్యాలతో ఆధునాతనంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేస్తామని హైదరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ చెకోలేకర్ లక్ష్మీ పేర్కొన్నారు. మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్ ఆవరణలో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆధునిక మరుగుదొడ్ల నిర్మాణ పనులకు చైర్మన్ చెకోలేకార్ లక్ష్మి, వైస్ చైర్మెన్ కోట్ల శ్రీనివాస్, ఫుల్ అడిషనల్ చార్జ్ ఉన్నతశ్రేణి కార్యదర్శి చిలక నరసింహారెడ్డి, పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు, వ్యాపారులకు మరింత సౌకర్యం కల్పించే ఉద్దేశంతో బిల్డ్ ఆన్ టాక్స్ విధానంలో నూతన మరుగుదొడ్లను నిర్మించనున్నట్లు వెల్లడించారు. నిర్మాణానికి రూ. 16 లక్షల వ్యయం ఖర్చు అవుతుందని తెలిపారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సమీక్షించి అవసరమైన అభివృద్ధి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సుమారు 15 సంవత్సరాలపాటు బీవోటి పద్ధతిలో టెండర్ దారులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.



మరుగుదొడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ చేకోలేకర్ లక్ష్మీ, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, ఇన్చార్జ్ ఎస్ జి ఎస్ చిలక నరసింహారెడ్డి తదితరులు

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, డైరెక్టర్లు మాదారం కృష్ణ, దుగ్గు జగదీష్, మస్రత్ సుల్తానా, కిషన్ సింగ్, రామారావు, సత్యనారాయణ, సాయిరాం, కనకాల శివాజీ, గ్రేడ్ 3 కార్యదర్శి పుష్ప, సిబ్బంది మాధురి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది

**మలక్ పేట ,ఆగస్టు 1, ప్రభాతవార్త:**
విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని పిఆర్టియు హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మూసారంబాగ్ లోని బాగ్ మూసారిమో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న తిరునగరి రాధాకృష్ణ పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పదవీ విరమణ చేస్తున్న తిరునగరి రాధాకృష్ణను పీఆర్టీయు ఆధ్వర్యంలో పుష్ప గుచ్చాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని పేర్కొన్నారు. సైదాబాద్ మండలం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాధాకృష్ణ తన వంతు సహాయ, సహకారాలు అందించారని తెలిపారు. రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ఎంతో కృషి చేసామని పేర్కొన్నారు. పదవి విరమణ చేసిన అనంతరం కూడా విద్యార్థులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేశ్వరరావు, వెంకటరెడ్డి, మండడి వెంకటరెడ్డి, రంజిత్ రెడ్డి, శ్రీనివాస్, రఘువీర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తిరునగరి రాధాకృష్ణను సన్మానిస్తున్న పిఆర్టియు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి తదితరులు

## బోనాల సందర్భంగా ఘటాల ఊరేగింపు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**
బోనాల జాతరను పురస్కరించుకొని ఘటాల ఊరేగింపు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు అమ్మవారి ఘటల ఊరేగింపు ఉత్సవ కమిటీ అధ్యక్షులు బోల్గం యశ్వాల్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ మోహన్ నగర్‌లోని బిజెపి కార్యాలయంలో ఘట్టాల ఊరేగింపు పోస్టర్‌ను శుక్రవారం యశ్పాల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా అమ్మవారి ఘటాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అమ్మవారి ఘటం ఊరేగింపు కార్యక్రమం మోహన్ నగర్ దుర్గామాత దేవాలయం నుండి బాలాజీనగర్ బంగారుమైసమ్మ దేవాలయం, ఎస్బిఐ కాలనీ శ్రీపోచమ్మ దేవాలయం, మోహన్‌నగర్ చిత్తారమ్మ దేవాలయం, కమర్షియల్‌టాక్స్ కాలనీ సీతలామాత దేవాలయం, ఎస్ఆర్ఎల్ కాలనీ పోచమ్మ దేవాలయం, కొత్తపేట విలేజ్ బురుజు మైసమ్మ దేవాలయం, కొత్తపేట శ్రీప్రసన్నమహంకాళి దేవాలయం, సత్యానగర్ మైసమ్మ దేవాలయం, శ్రీబంగారుగవ్వల రేణుక ఎల్లమ్మ దేవాలయం వరకు ఊరేగింపు జరుగుతుందన్నారు. సాయంత్రం 6 గంటలకు అంబరి ఊరేగింపు, పోతరాజు విన్యాసాలతో ఊరేగింపు ఉంటుందన్నారు. ఊరేగింపు కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, హైదరాబాద్ అధ్యక్షులు భరత్ గౌడ్, కార్పొరేటర్లు ముఖ్యఅతిథులుగా హాజరవుతారని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌కుమార్, రవీందర్, గౌరవ్‌షా, వినోద్, తరుణ్, వెంకట్, సంపత్, వరుణ్, అవినాష్, విష్ణు, మల్లికార్జున్, అభినయ, యశ్వంత్, సాయి పృథ్వీ పాల్గొన్నారు.



బోనాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న యష్పాల్‌గౌడ్

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసూదన్‌రావు పదవీ విరమణ అభినందన సభ

**సరూర్‌నగర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**
దాదాపు మూడు దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ వేలాది మంది విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించి వారు జీవితంలో ఉన్నత స్థానాల్లో స్థిరపడేందుకు బంగారు బాటలు వేసిన హైదరాబాద్ పాతబస్తీ అంబికానగర్ ఉప్పుగూడలోని శాంతినికేతన్ ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ తిమ్మరాజు మధుసూదన్‌రావు పదవీ విరమణ వీడ్కోలు అభినందన సభ ఘనంగా జరిగింది. ఒకే పాఠశాలలో 29 సంవత్సరాలకు పైగా సమర్థవంతంగా పని చేసిన మధుసూదన్‌రావు పదవీ విరమణ పొందిన సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్.రంగారావు, ప్రిన్సిపాల్ విమరా రంగారావుల ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మాన అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా వెంక్రటావు మెమోరియల్ ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాల హెడ్మాస్టర్ రేణుక, సుల్తాన్‌షాహి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ లక్ష్మణ్, యునైటెడ్ టీచర్స్ ఫోరం (యుటిఎఫ్) హైదరాబాద్ జిల్లా కార్యదర్శి రమేష్ తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్‌లతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మధుసూదన్‌రావును పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. సుదీర్ఘ సర్వీసులో ఎలాంటి రిమార్కులు లేకుండా పని చేసి విద్యార్థులకు మంచి భవిష్యత్తే లక్ష్యంగా విధులు నిర్వహించి పాఠశాలకు పేరు తీసుకొచ్చినందుకు వారు ఆయనను అభినందించారు. పదవీ విరమణ పొందిన ఆయన ఆయురారోగ్యాలతో శేష జీవితం గడపాలని వారు ఆకాంక్షించారు.



పదవీ విరమణ పొందిన తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ తిమ్మరాజు మధుసూదనరావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**ఉపాధ్యాయ జీవితం సంతృప్తినిచ్చింది: మధుసూదన్‌రావు**
సుదీర్ఘ ఉపాధ్యాయ సర్వీసు తన జీవితానికి సంతృప్తి నిచ్చిందని రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, గౌరవ డాక్టరేట్ పురస్కార గ్రహీత తిమ్మరాజు మధుసూదన్‌రావు అన్నారు. పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో ఉంటూ చిత్తశుద్ధితో పని చేస్తే సాధించలేనిది అంటూ ఏదీ ఉండదని వ్యాఖ్యానించారు. విద్యార్థుల తల్లిదండ్రుల కలలను సాకారం కావడంలో ఉపాధ్యాయుల పాత్ర కూడా ఉంటుందని ఆయన అన్నారు. పదవీ విరమణ పొందిన సందర్భంగా తనపై అభిమానంతో వీడ్కోలు అభినందన సభను ఘనంగా ఏర్పాటు చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆగస్టు 3వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు పాతబస్తీ గౌలీపురా గాంధీ విగ్రహం సమీపంలోని కన్యకాపరమేశ్వరి ట్రస్ట్ భవన్‌లో నిర్వహించే పదవీ విరమణ వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కామధేను సహిత శ్రీకృష్ణుడి భారీ విగ్రహం ఏర్పాటుకు రంగం సిద్ధం

**సరూర్‌నగర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**
మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి విజన్‌తో ప్రజలకు ఆహ్లాదాన్నందించే విధంగా సుందరీకరణ పనులు జరుగుతున్న మరో తటాకం మీర్‌పేట్ మంత్రాల చెరువుపై కార్పొరేషన్ లోని జిల్లెలగూడ, మీర్‌పేట్‌లకు చెందిన యాదవులు కామధేను సహిత శ్రీకృష్ణుని భారీ విగ్రహం ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే జిల్లెలగూడలో సుందరీకరించి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దిన చందన చెరువు కట్టపై సబితా ఇంద్రారెడ్డి చొరవతో చెరువు కట్టపై భవ్యమైన కట్ట మైసమ్మ భవ్యమైన ఆలయం నిర్మాణం కాగా కట్ట పొడవునా దేశ భక్తులు, మహనీయులు, మహానుభావులు, పోరాట వీరుల విగ్రహాలను ప్రతిష్టించి హైదరాబాద్ శివార్లలో మినీ ట్యాంకుబండ్‌ను తలపించే విధంగా చేశారు. ఈ నేపథ్యంలో జిల్లెలగూడకు ఆనుకొని ఉన్న మీర్‌పేట్‌లో ఉన్న మరో చెరువైన మంత్రాల చెరువు సుందరీకరణ పనులతో అభివృద్ధికి నోచుకుంటున్న తరుణంలో ఇటీవల రెండు గ్రామాలకు చెందిన యాదవులు శ్రీకృష్ణుని విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని సబితారెడ్డిని కోరడం జరిగింది. ఈ మేరకు స్పందించిన ఆమె చెరువు కట్ట వద్ద విగ్రహం ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేయడంతో యాదవ నాయకులు 9 అడుగుల ఎత్తున్న రాతి గుండుపై 9 అడుగుల భారీ విగ్రహ నిర్మాణంపై దృష్టి సారించారు.

**సబితారెడ్డికి శ్రీకృష్ణ విగ్రహ ఏర్పాటు కమిటీ కృతజ్ఞతలు**
తమ విజ్ఞప్తిని మన్నించి మీర్‌పేట్ మంత్రాల చెరువు కట్ట వద్ద కామధేను సహిత శ్రీకృష్ణుని విగ్రహం ఏర్పాటుకు సహకరించినందుకు హర్షం వ్యక్తం చేసిన జిల్లెలగూడ, మీర్‌పేట్ గ్రామాల యాదవులు శుక్రవారం సబితారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు వారు ఆమెను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు జెనిగె జంగయ్య యాదవ్, బచ్చనమోని కాశీరాం యాదవ్, ఎనుగుల అనిల్‌కుమార్ యాదవ్, అబ్బనమోని గోపియాదవ్, వర్ధం నాగేశ్ యాదవ్, జెనిగె శ్రీశైలం యాదవ్, రెండు గ్రామాల యాదవ పెద్దలు రాసాల నర్సింగ్‌రావు యాదవ్, మద్ది యాదగిరి యాదవ్, తొలిసూరి నర్సింహ యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్, బెల్లి మల్లేష్ యాదవ్, మెట్టు సుదీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సబితా ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న శ్రీకృష్ణ విగ్రహ ఏర్పాటు కమిటీకి చెందిన జిల్లెలగూడ, మీర్‌పేట్ యాదవులు

### విజయదుర్గా మాత దేవాలయంలో సామూహిక కుంకుమార్చన



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న సునీల్‌రెడ్డి

**సైదాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**
శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా సైదాబాద్ మాతా మైదానంలోని శ్రీ విజయదుర్గా మాత దేవాలయానికి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. మధ్యాహ్నం దేవాలయంలో అన్నదానం చేశారు. ఒనస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శేఖర్, రాజేశ్వరి, దయానంద్, హెల్త్ క్యాంపు ఇంఛార్జి వెంకట్‌రెడ్డి, దేవాలయ కమిటి సభ్యులు రవి శంకర్, సునీల్‌రెడ్డి, సంగీత రెడ్డి, సంతోషి, కౌసల్య, నాగమణి, శ్రీలక్ష్మి, మధుమతి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

### నిల్వ ఉండే నీటితో దోమల వ్యాప్తి : దేవేందర్‌రెడ్డి



జాయింట్ కమీషనర్‌ను సన్మానిస్తున్న ప్రసాద రావు తదితరులు

**సైదాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** నిల్వ ఉన్న నీరు దోమల వ్యాప్తికి కేంద్రంగా మారుతుందని జాయింట్ కమీషనర్ దేవేందర్ రెడ్డి అన్నారు. ఐఎస్ సదన్ డివిజన్ సుబ్రహ్మణ్యంనగర్‌లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో దోమ కాటు, లార్వా పుట్టుక, దోమల వ్యాప్తి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళా సంఘాలకు, మహిళలకు, స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కమీషనర్ మాట్లాడుతూ ఇంటి డాబాలపై, ఇంటి చుట్టు పక్కల పడవేసిన చిన్న చిన్న పాత్రల్లో నిల్వ ఉండే నీరు, ఇంటి పరిసరాల్లో ఉండే మురుగునీరు దోమల పుట్టుకకు కారణమవుతుందన్నారు. ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రత్నం, యాదయ్య, నరేందర్, కాలనీ వాసులు నేరెళ్ల ప్రసాద రావు, శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదకర విద్యుత్ పోల్‌ను సరిచేయాలి : కార్పొరేటర్

**సైదాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ కరణ్‌బాగ్‌లో ఆర్‌కెఎస్ హరినీమ్ అపార్ట్‌మెంటు వద్ద ట్రాన్స్ ఫార్మర్ ఉన్న విద్యుత్ పోల్ ప్రమాద ఘంటికలు మోగిస్తుందని, దానికి వెంటనే తగిన మరమ్మత్తులు చేపట్టాలని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. స్థానికుల సమాచారం మేరకు ఎలక్ట్రిసిటి ఎఇ శ్రీనివాస్‌రెడ్డితో కలసి విద్యుత్‌పోల్‌ను కార్పొరేటర్ అరుణ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

### వినాయకనగర్ కాలనీని అభివృద్ధి చేసి చూపిస్తా : కొప్పుల నర్సింహా రెడ్డి



సీసీ రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్.

**హయత్ నగర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**
ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం వినాయక నగర్ కాలనీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తానని మన్సురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన వివేకానంద స్కూల్ నుండి పోచమ్మ టెంపుల్ చౌరస్తా, లైబ్రరీ వరకు కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వెంకటేశ్వర స్కూల్ రోడ్ లో 55 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వాటర్ స్టాగ్నేషన్ పాయింట్, సి.సి రోడ్డు పనులను వారంలో ప్రారంభిస్తామని తెలిపారు. సంవత్సరాల తరబడి ఎదుర్కొంటున్న భూగర్భ డ్రైనేజ్ సమస్యతో పాటు వర్షాకాలంలో రోడ్లపై నిలుస్తున్న వరదనీటి సమస్యను జోనల్ కమిషనర్ కి వివరించి, వీడియో ద్వారా చూపి సమస్య పరిష్కారానికి 55 లక్షల రూపాయల నిధుల విడుదల చేయించడం జరిగిందన్నారు. వివేకానంద స్కూల్ వద్ద రోడ్లను వెడల్పు వేయడం వల్ల వాహనాల పార్కింగ్ కు అనువుగా ఉంటుందన్నారు. ఇంటి బయట ఉన్న ట్రీ గార్డ్ గోడలను, రాంపులను తొలగించుకొని విశాలమైన రోడ్డు నిర్మించుటకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు కళ్ళెం శంకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, రమణారెడ్డి, వెంకట్ రెడ్డి, పి.దామోదర్ రెడ్డి, సాయిరామ్ గౌడ్, సోమి రెడ్డి, దాసరి మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

### ఘనంగా క్రిస్టల్ సీనియర్ సిటిజన్స్ వార్షికోత్సవ వేడుకలు



**వనస్థలిపురం. ఆగస్ట్.1.ప్రభాతవార్త**
బి.యన్.రెడ్డి. నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ క్రిస్టల్ విల్లాస్ లో క్రిస్టల్ సీనియర్ సిటిజన్స్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ,దీప ప్రజ్వలన, గణపతి స్తోత్రం తో కార్యక్రమం ప్రారంభించారు.కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు.ఈ వేడుకలకు ముఖ్య అతిధులు తెలంగాణా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్య అతిధులు ఆర్.నరసింహ, పి.వి.ఎస్.ఎన్. చౌదరి, ఎం. సత్యయ్య గౌడ్ ,వేణుగోపాల్ రావు, ఏ.సత్యనారాయణ తదితరులను ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలలో స్వరాజరి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కె.జ్ఞాన కుమార్ బృందం అందించిన సంగీత కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది.శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మహిళల గాన ప్రదర్శన, భక్తి గీతాలు అలరించాయి.క్రిస్టల్ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు మధుసూదన్,నాగన్న,కుమార్ ,మహిపాల్ రెడ్డి,పి.వి.వి.సత్యనారాయణ, అనురాధ,కల్పన పాల్గొన్నారు.

### మొక్కలు నాటండి పర్యావరణాన్ని రక్షించండి



మొక్కలు నాటుతున్న అరుణసురేందర్‌యాదవ్

**ఎల్.బి.నగర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్ కోరారు. డివిజన్ పరిధిలోని ప్రతి బూతులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం కోఆపరేటివ్ బ్యాంకు కాలనీలో ప్రారంభించారు. అదేవిధంగా సాయినగర్‌లో సిల్వర్‌ప్లేట్ నుండి చానిక్యపూరికమాన్ వరకు రూ.22.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు కార్పొరేటర్ అరుణసురేందర్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పంగ శ్రీకాంత్, పాల్వాయి సంజీవరెడ్డి, అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, నూకల పద్మారెడ్డి. దప్పు రాజు,సుధాకర్, ఉమేష్‌గౌడ్, శివకృష్ణ, పున్న భాస్కర్, రాముగౌడ్, జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

### 12న అన్ని రంగాలలో వాటా కోసం పాదయాత్ర



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయంగా అన్ని రంగాల్లో మావాటా మాకు కావాల్సిందేనని తెలంగాణ విశ్వకర్మ జేఏసీ చైర్మన్ రాయబండి పాండురంగచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 12న తలపెట్టిన విశ్వకర్మ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్ర గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాయబండి మాట్లాడుతూ విశ్వకర్మలేని ఉద్యమంలేదు, దేశ రాష్ట్ర సంపదలో కమ్మరం, వడ్రంగం, కంచరం, శిలాశిల్పి, స్వర్ణకారుల పంచదాయిలు అగ్రభాగాన సంపద సృష్టిస్తే వికేంద్రీకరణలో మాత్రం శూన్యం చేసిన పాపంపాలకులదే అన్నారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని అసెంబ్లీలో ఆవరణలో ఏర్పాటు చేయాలని, తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి విగ్రహాన్ని ట్యాంక్‌బాండ్‌పై వెంటనే ప్రతిష్టించాలని, విశ్వబ్రాహ్మణ సహకార సొసైటీ కార్పొరేషన్‌లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని, విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనానికి రూ.10 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ జేఏసీ నాయకులు నారోజు కుమారస్వామి, కొత్తోజు సంతోష్‌చారి, బాలనరసింహచారి, మారోజు రామాచారి, పోలోజు స్వామిచారి, పోలోజు లోకేష్‌చారి, అశోక్‌చారి, ఫిరంగి ధర్మాచారి, ఆంజనేయచారి, వెంకటేష్‌చారి, ప్రశాంత్‌చారి, ఫిరంగి భాస్కరాచారి, కపిలవాయి రమేష్‌చారి, సింహాద్రి సోమేశ్వరచారి, అన్నదానం భాస్కర్, రాయబండి కరుణాచారి, నారోజు వెంకటేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

### దుష్ప్రచారం చేస్తున్న కెసిఆర్ కుటుంబం

**ఎల్.బి.నగర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**
బనకచర్ల అంశంపై కెసిఆర్ కుటుంబం దుష్ప్రచారం చేస్తుందని టిడిపి మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సంధ్యాపోగు రాజశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులు చేస్తున్న దుష్ప్రచారం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ బనకచర్ల ప్రాజెక్టును ముందుపెట్టి ప్రాంతీయ విభేదాలు సృష్టించి భవిష్యత్తులో టిడిపి తెలంగాణలో ఎదగకుండ ప్రయత్నం చేస్తున్నారని, బిఆర్ఎస్ నాయకులు చేసే ప్రచారాలు స్వార్థంతో, మోసపూరిత ప్రసంగాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అబద్దాలు మాట్లాడడం కేసిఆర్ కుటుంబానికి అలవాటుగా మారిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని బయపడి ఇలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

### జనహిత యాత్రలో మాజీ మేయర్ చిగిరింత పారిజాత



తెలంగాణలో సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి పాదయాత్రలు చేస్తున్న పారిజాత

**సరూర్‌నగర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరిగిన కాంగ్రెస్ జనహిత యాత్రలో టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పరిగి నియోజకవర్గం పరిగి మండలంలోని రంగాపూర్ గ్రామం నుండి పరిగి పట్టణం వరకు జరిగిన యాత్రలో ఏఐసిసి ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్, జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, మంత్రి కొండా సురేఖ, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులతో కలిసి పాదయాత్రలు చేశారు. పారిజాతతో పాటు బడంగ్‌పేట్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు పెద్దబావి మౌనిక సుదర్శన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### మీర్‌పేట్ నూతన ఇన్స్‌పెక్టర్‌కు కాంగ్రెస్ నేతల సన్మానం



ఇన్స్‌పెక్టర్ శంకర్‌నాయక్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సరూర్‌నగర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**
బదిలీపై మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్‌గా వచ్చి బాధ్యతలు చేపట్టిన ఇన్స్‌పెక్టర్ శంకర్ కుమార్ నాయక్‌ను కాంగ్రెస్‌కు చెందిన ఏఐసిసి తెలంగాణ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షుడు సామ భాస్కర్‌రెడ్డి, పార్టీ నాయకుడు కొవ్వూరు రాకేష్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఇన్స్‌పెక్టర్‌ను శాలువాతో సన్మానించి బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు తెలిపారు.